




అనంతపురం/శ్రీ సత్యసాయి


తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 27 మార్చి 2025 | పేజీలు : 04


# రైల్వే ఆసుపత్రుల సమస్య, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఏర్పాటుకై..

**- పార్లమెంటులో ప్రస్తావించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**




**పార్లమెంట్‌లో మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ**

**అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో**

పారామెడికల్ సిబ్బంది నియామక సమస్యలు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఏర్పాటు అవసరం వంటి కీలక అంశాలను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటివరకు ఫార్మసిస్టులు, రేడియోగ్రాఫర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు వంటి పారామెడికల్ సిబ్బంది నియామకం పబ్లిక్ అడ్వర్టైజ్‌మెంట్ నియామక కమిటీ ద్వారా జరుగుతుండేది, అయితే, ఇటీవల ప్రభుత్వ ఈమార్కెట్‌ప్లేస్ ద్వారా మాత్రమే నియామక ప్రక్రియ చేపట్టాలని మార్పు చేయడం జరిగింది. ఈ విధానం ఆసుపత్రి యాజమాన్యానికి అభ్యర్థుల అర్హతలు, నైపుణ్యాలు, అనుభవం పరిశీలించే అవకాశాన్ని తగ్గిస్తోందన్నారు. అంతేకాదు, తరచూ సిబ్బంది మారడం వల్ల ఆసుపత్రి కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతోందని, దీని ప్రభావం రోగులకు అందించే వైద్య సేవల నాణ్యతపై పడుతోందన్నారు. కాబట్టి, గత నియామక విధానాన్ని పునరుద్ధరించి, ఆసుపత్రి కమిటీ ఆధ్వర్యంలో మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్రాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ అవసరం అని రైల్వే మంత్రి సమాధానంలో 2014-15 నుంచి 5.02 లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడం గమనార్హం అయితే, ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ నియామకాల్లో ఇప్పటికీ సవాళ్లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడ, గుంటకల్లు, గుంటూరు వంటి నాలుగు ప్రధాన రైల్వే డివిజన్లు ఉన్నప్పటికీ, ఇప్పటికీ స్వంత రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ లేదని సభ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీని కారణంగా, అనేక ఉద్యోగ ఖాళీలు భర్తీ కాకుండా ఉండిపోతున్నాయన్నారు. ముఖ్యంగా రైల్వే ఆసుపత్రుల్లో. దీని వల్ల ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యత తగ్గిపోతోందన్నారు. కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ఎంపీ పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రైల్వే ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు పెరగాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందిస్తూ, నియామకాలు గతంలో ప్రత్యక్షంగా నిర్వహించేవని, కానీ ఇప్పుడు పారదర్శకత కోసం ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ ద్వారా చేపడుతున్నామని తెలిపారు. విధానంలో ఏమైన సమస్యలు ఎదుర్కొంటే, వాటిని తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రామగిరిలో ఎంపిపి ఎన్నికపై ఉద్రిక్తత

**- వైసిపి, టిడిపి వర్గీయుల ఘర్షణ**
**- భారీగా మోహరించిన పోలీసులు**



గొడవ కారణంగా కారు అద్దాలను పగలగొట్టిన ఇరు పార్టీల నాయకులు

**రామగిరి, మార్చి 26 ప్రభాతవార్త**

రామగిరి ఎంపిపి ఎన్నిక గురువారం జరగనుండటంతో వైసిపి వర్గీయులు బుధవారం మధ్యాహ్నం విప్ పత్రాలు అందించేందుకు మండల కేంద్రానికి వచ్చారు. అదే సమయానికి టిడిపి వర్గీయులు కూడా అక్కడకు రావడంతో ఒకరికొకరు మాటమాట పెరిగి గొడవకు దిగారు. వైసిపి వర్గీయులు వచ్చిన వాహనాన్ని టిడిపి వర్గీయులు ధ్వంసం చేశారు. టిడిపి వర్గానికి చెందిన యాదగిరి బొలేరాను వైసిపి వర్గీయులు ధ్వంసం చేశారు. దీనిపై ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. వైసిపి వర్గీయులు తక్కువగా ఉండటంతో, తెలుగుదేశం నాయకులు గుంపులుగా రావడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సిఐ శ్రీధర్, రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ గొడవను సర్దుమనిచే ప్రయత్నం చేశారు. వెంటనే డిఎస్పీ హేమంత్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గీకులను అక్కడి నుంచి పంపించేశారు. అయితే తాము అధికారంలో ఉన్నా ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లు తామపై దాడులకు దిగుతున్నారని, టిడిపి వర్గీయులు ఆరోపించగా తమపై దాడి చేసి తామే దౌర్జన్యం చేశ్రూమంటూ టిడిపి వర్గాలు మాపై నింధలు వేసి కేసుల్లో ఇరికించేందుకు యత్నిస్తున్నారని వైసిపి వర్గీయులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన విషయం తెలుసుకున్న ఎస్పి రత్న వెంటనే రామగిరికి చేరుకుని అక్కడి పరిస్థితులను సమీక్షించారు. గురువారం జరగనున్న ఎన్నికకు అక్కడ అధికారులతోనూ పోలీసులతో సమీక్ష నిర్వహించారు. దాదాపు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. రామగిరి మండల పరిషత్ కార్యాలయం పోలీసుల ఆధీనంలోకి వెళ్లింది. నేడు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సంఘటనపై కూడా ఇరు వర్గీయుల ఫిర్యాదులను స్వీకరించి సమాచారాన్ని సేకరించి విచారణ జరిపి చర్యలు చేపడుతామని తెలిపారు.



గొడవలను సద్దుమనిగిస్తున్న పోలీసులు

# ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు పెట్టవద్దు ప్రకాష్ రెడ్డి

**- మా చూపు అభివృద్ధి వైపు మాత్రమే ఉంది - మేము మీ కోణంలో ఆలోచిస్తే తట్టుకోలేరు**

**- మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత వార్నింగ్ - రామగిరి సంఘటనపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే సునీత**



**విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రామగిరి, మార్చి 26 ప్రభాతవార్త**

ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చిచ్చు పెట్టాలని చూస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం రామగిరిలో జరిగిన సంఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ విధంగా జరిగాయో రాష్ట్రమంతా చూసిందన్నారు. కనీసం నామినేషన్ వేసేందుకు కూడా ఎవరికి అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. అసలు ఎంపీపీ విషయంలో మా సభ్యుల బలం లేదని అలాంటప్పుడు ఇందులో తమ జోక్యం ఎందుకు ఉంటుందని ఆమె ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా రామగిరి ఎంపీడీవో కార్యాలయం వద్దకు వచ్చి తెలుగుదేశంపార్టీ నాయకులను కార్యకర్తలను రెచ్చగొట్టారన్నారు. పక్కా పథకం ప్రకారమే వాహనాల్లో మారుణాయుధాలు తీసుకొచ్చారని సునీత ఆరోపించారు. మొన్నటి రోజు మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి పై హత్యాయత్నం చేయించారని, ఇటీవల గ్రామాల్లో మళ్లీ ఫ్యాక్షన్ కక్షలు రేపుతున్నారని ప్రకాష్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రామగిరిలో పోలీసులు సంయమనంతో వ్యవహరించారు కాబట్టే అక్కడ పరిస్థితి చేయి దాటలేదన్నారు. తాను ఉదయం నుంచి ప్రజా దర్బార్‌తో పాటు పార్టీ కార్యకర్తల సమావేశం, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో సమావేశం వంటి కార్యక్రమాల్లో బిజీగా ఉన్నానన్నారు. అసలు ఈ గొడవ జరిగిన తర్వాతే నాకు సమాచారం అందిందన్నారు. ప్రజలు నాపై నమ్మకంతో ఒక బాధ్యత ఉంచారని, అందుకే మా ఆలోచన అంతా అభివృద్ధి వైపే ఉందన్నారు. మీరు పని లేక గ్రామాల్లో కక్షలు రేపుతున్నారని, మీ కోణంలో మేము ఆలోచిస్తే, మీరు తట్టుకోలేరని ఎమ్మెల్యే సునీత వార్నింగ్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారు కాబట్టే, మీరు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. మరోసారి తమపై, టిడిపి నాయకులపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.

# పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**శ్రీ సత్య సాయి జిల్లా, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీ సత్య సాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. జిల్లాలలో 15 ప్లస్ గ్రోత్ రేట్ సాధించే విధంగా జిల్లా ప్రగతి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని తెలిపారు. బుధవారం విజయవాడ సచివాలయం నందు జిల్లా కలెక్టర్ల సదస్సు 2వ రోజు సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతిపైన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పకృతి వ్యవసాయం కింద 5,000 హెక్టర్ల కింద రైతుల పంటలు పండించడానికి ఆమోదం తెలిపి ఉన్నారని పేర్కొన్నారు.10 వేల హెక్టార్లలో తృణధాన్యాలు మరియు రాగి పంటలు పండించడానికి చర్యలు చేపడుతున్నాము, అదనపు విస్తీర్ణం ద్వారా రైతులకు మునగ, మరియు గిర్ల సిడియో పై ప్రాధాన్యత ఇస్తూ ఏ గ్రేడ్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు చేపడుతున్నామని 13.57 శాతం వృద్ధిరేటుగా అమలు చేయుచున్నామని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటల ద్వారా 18.65 శాతం వృద్ధిరేటు సాధించడం జరిగిందని తెలిపారు.అయితే ఈ పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్ , హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే విధంగా ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు. హిందూపూర్ జోను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు. సిబిఆర్ రిజర్వాయర్ మరియు గొల్లపల్లి రిజర్వాయర్ లో కొత్త చేపల విత్తన క్షేత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. లైవ్ స్టాక్ యూనిట్లను పెంచి, పశు గ్రాసాన్ని 350 హెక్టార్ల వరకు విస్తరించాలని, సీజనల్ వ్యాధులను నిరోధించడానికి సాంకేతికతను వినియోగిస్తూ పాలు, గుడ్ల ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళిక రూపొందించామని వివరించారు. అదే విధంగా మత్స్య, ఉత్తమ , నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేసి, ప్రభుత్వ చేపల ఫారంలను బలోపేతంచేయడానికి,ఎప్పటికప్పుడు వ్యాధులను తనిఖీలు చేయడానికి ఆక్వా ల్యాబ్ ఏర్పాటుకు చర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. దీనివలన జిల్లాలో 3 వేల మంది మత్స్యకారులకు లబ్దిజరుగుతుందని, జిల్లాలో మైనింగ్ మరియు క్వారీ ఇంగ్ ద్వారా జిల్లాకు అదనపు ఆదాయం చేకూర్చడం జరిగిందని వివరించారు. ప్రధానమైన15 రంగాలలో 15 శాతం వృద్ధి రెట్టు లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.100 శాతం భూ సేకరణ పూర్తి చేసి రైల్వే వారికి భూమి అప్పగించడం జరిగిందని తెలిపారు, ఈ ఏడాదిలో నవంబర్ మాసంలో జరగనున్న శ్రీ సత్య సాయి జయంతి ఉత్సవాలకు పటిష్టంగా నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతితో చర్యలు చేపడతామని వివరించారు. ఎన్.హెచ్ 42 లోని ముదిగుబ్బ నుండి కదిరి సెక్షన్ వరకు రూ.427.26 కోట్ల అంచనా తో 21.10 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్ల రహదారి పనులు అభివృద్ధి చేయుచున్నామని పేర్కొన్నారు, కియా అనుబంధ సంస్థల ద్వారా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ ఉందని తెలిపారు, పాలసముద్రం నందు నాసిన్ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు, కదిరి, మడకశిర, పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు, ఎన్ పి కుంట, కదిరి, సోలార్ విద్యుత్తుకు అధిక అధిక ప్రాధాన్యత ఇచ్చుచున్నామని పేర్కొన్నారు, పెనుగొండ, మడకశిర, లేపాక్షి, కదిరి, పుట్టపర్తి టూరిజం సర్క్యూట్ ద్వారా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్**

## పోలీసులను అడ్డం పెట్టుకొని
# టిడిపి వారు ఫ్యాక్షన్ చేయాలని చూస్తున్నారు

**అనంతపురం, మార్చి 26, ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో పసుపు చొక్కా తొడుక్కొని పోలీసులు ఉద్యోగం చేస్తున్నారని, పోలీసులను అడ్డం పెట్టుకొని రాప్తాడు నియోజకవర్గంలో ఫ్యాక్షన్ చేయాలని టిడిపి వారు చూస్తున్నారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. బుధవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో మేము అనుకుంటే తెలుగుదేశం వారు తిరిగేవారా అన్నారు. రామగిరి లో ఎంపీపీగా ఎన్నికయ్యే ఎటువంటి అవకాశం లేకపోయినా పోలీసుల సహాయంతో రౌడీయిజం ద్వారా కైవసం చేసుకోవాలని చూస్తున్నారు అని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ పోలీసులను అడ్డం పెట్టుకొని రాప్తాడు నియోజకవర్గంలో ఫ్యాక్షను పెరిగే విధంగా ప్రవర్తిస్తున్నారు అని, గత ఐదేళ్లలో ఫ్యాక్షన్ దూరంగా రాప్తాడు నియోజకవర్గాన్ని ఉంచామని ఆయన వివరించారు.. రామగిరి లో పరిస్థితులు అదుపులో ఉన్నాయిజిల్లా ఎస్పీ రత్న వెల్లడి శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండల కేంద్రంలో ప్రస్తుతం పరిస్థితులు అదుపులో ఉన్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పి రత్న తెలిపారు. రామగిరిలో తన గెలిచిన విలేకరులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రేపటి రోజు అయినా గురువారం ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో వైసీపీ, టిడిపి నాయకులు ఇవాళ ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారన్నారు. అయితే వీరి మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకున్న వెంటనే పోలీసులు అప్రమత్తమై వారిని అక్కడి నుంచి పంపించి వేశారన్నారు. ప్రస్తుతం ఇరువర్గాల ఫిర్యాదులు మేరకు కేసులు నమోదు చేస్తున్నట్లు వివరించారు. వైసిపి నాయకుల వాహనాల్లో మారుణాయుధాలు ఉన్నాయన్న వాటిపై తమకు సమాచారం లేదని ఎస్పీ తెలిపారు.



**మాట్లాడుతున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్**

# తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అరెస్ట్

**- సోమందేపల్లి వద్ద పోలీసుల అదుపులో**
**- పోలీసుల అత్యుత్సాహం**

**సోమందేపల్లి మార్చి 26 ప్రభాతవార్త**

పోలీసుల అత్యుత్సా హం మరోసారి బయలు పడింది. బెంగళూరు నుండి అనంతపురం వెళుతున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో సోమందేపల్లి వై జంక్షన్ వద్ద పోలీసులు కాపుగాచి అరెస్టు చేశారు. రామగిరిమండలంలో గురువారం జరగనున్న ఎంపీపీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలో భాగంగా అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పుకుంటున్నారు. అందులో భాగంగా సోమందేపల్లి వైజంక్షన్ నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ప్రకాశ్ రెడ్డి ని తరలించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు జెడ్పిటిసి డిసి అశోక్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. అనంతరం మూడు గంటల ప్రాంతంలో సత్య సాయి జిల్లా ఇన్చార్జ్ మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. ప్రకాష్ రెడ్డి అరెస్టుకు గల కారణాలను డీఎస్పీని అడిగి తెలుసుకున్నారు. రామగిరి ఎంపీపీ ఎన్నికలలో 144 సెక్షన్ అమల్లో ఉందని నేతలు స్థానిక ప్రాంతంలో ఉంటే ఉద్రిక్త వాతావరణంతో పాటు, బయానక సంఘటనలు చోటు చేసుకునే ప్రమాదం ఉంటుందని ముందస్తు చర్యల్లో భాగంగా అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి వాహనంలో వేట కొడవళ్ళు లభ్యమైనట్టు పోలీసులు చెప్పుకొచ్చారు. అనంతరం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో పోలీసులు ప్రత్యేక వాహనంలో ప్రకాష్ రెడ్డిని జిల్లా సరిహద్దులు దాటించి బెంగళూరు ప్రాంతాలకు తరలించారు.



**పోలీసుల అదుపులో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**




తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అరెస్టుపై మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్



**ప్రకాష్ రెడ్డిని బెంగళూరుకు తరలిస్తున్న దృశ్యం**

## సమగ్రశిక్షలో కీలక పోస్టుల భర్తీలో
# అంతులేని నిర్లక్ష్యం..!




**- ఎనిమిది నెలలుగా సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు ఖాళీ**
**- ఖాళీ పోస్టులు భర్తీకి ఆగస్టులో నోటిఫికేషన్ ఇచ్చిన జిల్లా కలెక్టర్**
**- ఫిబ్రవరిలో పదవీ విరమణ పొందిన ఎఫ్ఏవో**
**- నెల క్రితం తనకు జీసీడీవో బాధ్యతలు వద్దని లెటర్ రాసిచ్చిన ఎంఈవో-2**
**- తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ, సమగ్రశిక్ష రాష్ట్ర ఉన్నతాధికారులు**

**అనంతపురం న్యూటౌన్, మార్చి 26 ప్రభాతవార్త**

ఆ ప్రాజెక్టు కార్యాలయంలో ఖాళీగా ఏర్పడిన సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాల్సిన భాధ్యత ఆ శాఖ ఉన్నతాధికారులదే. కానీ ఎనిమిది నెలలుగా ఎనిమిది సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులను భర్తీ చేయడంలో ఉన్నతాధికారులు అంతులేని నిర్లక్ష్యం చేస్తున్నారు.

అనంతపురం సమగ్రశిక్ష కార్యాలయంలో ఏఎంవో, జీసీడీవో (సెక్టోరియల్), అసిస్టెంట్ సెక్టోరియల్స్ అసిస్టెంట్ ఏఎంవో-కన్నడ, అసిస్టెంట్ ఏఎంవో-జనరల్, అసిస్టెంట్ సిఎంవో, అసిస్టెంట్ ఐఈడీ కోఆర్డినేటర్, అసిస్టెంట్ అలెస్కో, ఏఎస్‌వో పోస్టులు గత ఎడాది జూలై ఆఖర్‌లో ఖాళీ ఏర్పడినాయి. ఆ మరుసటి రోజే ఆ ఖాళీ పోస్టుల భర్తీకి జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ ఇచ్చారు. దరఖాస్తుల పరిశీలన, ఇంటార్వ్యూలు ప్రక్రియ నిర్వహించారు. ఆ తర్వాత ఎంపిక జాబితాను జిల్లా కలెక్టర్ ద్వారా ఎస్పీడీకి పంపించారు. అక్కడ కూడా కొన్ని నెలల పాటు ఫైల్ పెండింగ్‌లో పెట్టారు. దాదాపు నోటిఫికేషన్ ఇచ్చిన ఏడు నెలలకు ఏఎంవో, అసిస్టెంట్ అలెస్కో, జీసీడీవో, అసిస్టెంట్ ఏఎంవో నాలుగు పోస్టులను భర్తీ చేస్తూ ఎస్పీడీ ఉత్తర్వులను గోప్యంగా డీఈవో-డీపీసీకు పంపించారు. ఈ విషయం భయటకు రావడంతో ఆ నియమకాలను నిలుపుదల చేయాలని ఒత్తిడి రావడంతో విషయాన్ని ఎస్పీడీ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో ఎస్పీడీ ఆదేశాలతో ఆ నియమకాలను తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు సమాచారం. ఒక అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ నియమకాలతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆ నాలుగు పోస్టుల భర్తీ విషయంపై ఉన్నతాధికారులు స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోవడం వారి అంతులేని నిర్లక్ష్యానికి నిదర్శనం.

**ఇన్‌చార్జ్‌లతో పాలనను నెట్టుకొస్తున్న వైనం :**

డిప్యూటేషన్ మీద ఇన్‌ఛార్జ్ ఏఎంవోగా పనిచేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డికి దూరంగా ఉన్న పాఠశాలలో పోస్టింగ్ ఇచ్చారని ఆయన అక్కడ జాయిన్ కాకుండా దగ్గర్లో పోస్టింగ్ కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. మరొక టీచర్ కూడా ఆ విధంగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. డిప్యూటేషన్ మీద ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ సిఎంవోగా పనిచేస్తున్న గోపాలకృష్ణ కూడా తాను వచ్చే నెల నుంచి (శింగనమల జెడ్పీహెచ్ఎస్) పాఠశాలకు వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు సమాచారం. అంతే కాకుండా ఇన్‌చార్జ్ జీసీడీవోగా పనిచేస్తున్న శెట్టూరు ఎంఈవో-2 వాణిదేవి కూడా తాను ఇన్‌చార్జ్ జీసీడీవోగా

మిగతా 4లో...

# జిల్లాలో రూ.7.96 కోట్లు వసూలు

**డిపిఓ సమత**




**శ్రీ సత్యసాయి జిల్లా మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీ సత్య సాయి జిల్లాలోని 462 పంచాయతీలలో ఇప్పటివరకు 71 శాతం పన్ను వసూలు అయినట్లు డిపిఓ సమత తెలిపారు. జిల్లాలో 16 మేజర్ పంచాయతీలు 446 మైనర్ పంచాయతీలు ఉన్నాయి అన్నారు. ఈ ఏటా రూ 13.72 కోట్లు ఇంటి పన్ను వసూలు కావలసి ఉండగా ఇప్పటివరకు రూ 7.96 కోట్లు వసూలు అయినట్లు ఆమె తెలిపారు ఈనెల ఆఖరికి మరికొంత మొత్తం వసులయ్యే అవకాశము ఉందన్నారు. ఈ యేట మొండి పాత బకాయిలు బాగా వసూలు కావడంతోనే మంచి ఫలితం వచ్చిందన్నారు. జిల్లాలో చెన్నె కొత్తపల్లి మండలం లోని పంచాయితీలలో అత్యధికంగా 94 శాతం పన్ను వసూలు కాగా తలుపుల మండలం లోని పంచాయతీలలో అత్యల్పంగా 42 శాతం మాత్రమే పన్ను వసూలు కావడం జరిగిందన్నారు.

## జిల్లాలో 15 శాతానికి పైగా వృద్ధి సాధించడానికి
# కార్యాచరణ ప్రణాళిక తయారు చేశాం

**అనంతపురం కలెక్టరేట్ మార్చి 26 ప్రభాతవార్త**

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రెండవ రోజు బుధవారం 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కార్యాచరణ ప్రణాళికల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో, పరిశ్రమలు, సేవారంగంలో 15 శాతానికి పైగా వృద్ధి సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేశామని తెలిపారు.జిల్లాలో వ్యవసాయ రంగం కింద నేల ఆధారిత ఎరువులు మరియు సూక్ష్మ పోషణపై దృష్టి పెట్టామని, జెడ్.బి.ఎన్.ఎఫ్ కింద 35 వేల హెక్టార్లకు సేంద్రియ వ్యవసాయాన్ని విస్తరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఉద్యాన శాఖ కింద ఉద్యాన పంటల విస్తరణ, మైక్రో ఇరిగేషన్, ఉత్పత్తి పరిపూర్ణత పోస్ట్ హార్వెస్టర్ మేనేజ్మెంట్ కింద లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలను రూపొందించామన్నారు. పశువుల కోసం పలు కార్యక్రమాల అమలు, అటవీ శాఖ కింద క్షీణించిన అటవీ భూములలో అడవుల పెంపకం, నర్సరీ, పర్యావరణ పునరుద్ధరణ చేపట్టనున్నామని, ఫిషింగ్ కింద లక్ష్యాలను సరైన విధంగా చేపట్టడం, మైనింగ్ కింద ఖనిజ ఆదాయాన్ని రూ. 70 కోట్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, పరిశ్రమల శాఖ పరిధిలో తయారీ రంగం కింద రెండు పెద్ద యూనిట్లు మరియు పలు ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పీఎం సూర్య ఘర్ మరియు పీఎం కుసుమ్ కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేస్తామని, హెచ్ఎన్ఎస్ఎస్ విస్తరణ, ఎన్.హెచ్ 544డి పనులను గడువులోపు చేపడతామని తెలిపారు. పర్యాటకం కింద మూడు క్లస్టర్ లను, మూడు సర్క్యూట్లను ఏర్పాటు చేస్తున్నామని, గుత్తి కోటకు వెళ్లేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు, అక్కడ సాహస క్రీడలు, తదితరాలను చేపడుతున్నామన్నారు. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ నెల రోజుల్లోపు పూర్తి చేస్తామన్నారు. బ్యాంకింగ్ రంగంలో 23 వేల కోట్లకు రుణ సౌకర్యం కల్పించే ప్రణాళికను చేపట్టామన్నారు. జిల్లాను అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

02ATP27_02ATP27.qxd 26-03-2025 PM 10:28 Page 1



## అక్కమాంబ జాతర ఏర్పాట్లను అధికారులు, కమిటి సభ్యులతో సమీక్షించిన ధర్మతేజ

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త:**



అధికారులతో జాతర ఏర్పాట్లు చర్చిస్తున్న ధర్మతేజ

అత్యంత పురాతన, కళ్యాణదుర్గం ప్రజల ఆరాధ్యదైవం అయిన శ్రీ అక్కమాంబ జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు టిడిపి నాయకుడు ధర్మతేజ వివిధ శాఖల అధికారులు, కమిటి ఛైర్మెన్, సభ్యులతో కలిసి బుధవారం సమీక్షించ నిర్వహించారు. ఇప్పుడు ఎలా నిర్వహించాలి, కలశం తీసుకురావడం, ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు, తాగునీటి ఇబ్బంది, పరిశుభ్రత కోసం మున్సిపాలిటి, అగ్ని ప్రమాదాల నివారణ కోసం అగ్నిమాపక శాఖ, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు. ఆలయ కమిటి ఛైర్మెన్ పద్మావతి, తహసీల్దార్ బాస్కర్, మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణ బార్గవ్, ఫైర్ ఎస్ఎఫ్ఓ వసంతనాయక్, సీఐ నీలకంటేశ్వర్, విద్యుత్ఏఈ జయకృష్ణ, ఈఓ దేవదాస్, పూజారులు, టిడిపి నాయకులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించి భక్తులు లోపలికి వెల్లే మార్గం, బయటకు వచ్చే మార్గాలు, పానకం కడవలతో వచ్చే భక్తులకు ప్రత్యేక మార్గాలను సూచించారు. నిత్యం సీసీ కెమరాలు, డ్రోన్లతో పర్యవేక్షించాలని, భక్తులు వేగంగా దర్శనం చేసుకునేలా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెలిమేపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

బ్రహ్మసముద్రం.మార్చ్.26. ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న సీవో ఓబన్న

మండల పరిధిలోని చెలిమేపల్లి గ్రామము నందు ఆర్డిటి పాఠశాల యందు ఆర్డిటి సంస్థ వారి సౌజన్యంతో ఘనంగా అంతర్ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా ఆర్డిటి సిఓ. ఓబన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓబన్న మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహిళలు అన్నిరంగాలలో అభివృది చెందుతూ ముందుకు వెళ్లాలని .పిల్లలను సక్రమంగా చదివిస్తూ బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని స్వయం సహాయక సంఘాలలో బ్యాంకుల యందు రుణాలు తీసుకుని పొట్టేళ్ల పెంపకం ఆవులతో పాడి పరిశ్రమ.తోటలయందు కూరగాయలు పెంపకం . కుటీర పరిశ్రమలు లాంటి వాటితో అభివృద్ధిని మెరుగు పరచడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఉందని కావున మీరు ధైర్యంగా ముందుకు సాగుతూ అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.సిఓ మలోబన్న,సిబిటి ఆంజనేయులు.మహిళా మణులు పాల్గొన్నారు.

## రీ సర్వేపై రైతులకు అవగాహన ర్యాలీ....




రీ సర్వే రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు.

**తనకల్లు, మార్చి 26 ప్రభాతవార్త:**

తనకల్లు మండల పరిధిలోని మర్రెడ్డిపల్లి, బాలసముద్రం గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రీసర్వే ప్రారంభించాలని రైతులతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనకల్లు మండలంలోని రెండవ విడత మర్రెడ్డిపల్లి, బాలసముద్రం గ్రామాల యందు రైతులకు అవగాహన కొరకు తహసీల్దార్ శోభ సువర్ణమ్మ, రీసర్వే తహసీల్దార్ మల్లికార్జున, సర్వేయర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ గ్రామాలలో రైతులకు సంబంధించిన భూములను ఎవరైనా ఆక్రమించుకొని ఉంటే వాటిపై తగు చర్యలు తీసుకొని మీ భూములు మీకు రీసర్వే ద్వారా అందజేస్తామని వారు అన్నారు. తహసీల్దార్, ఆర్.యస్.డి.టి, మండల సర్వేయర్ మరియు సర్వే టిం అధికారులు, రైతులు హాజరయ్యారు.

## విద్యుత్ ప్రమాదంలలో మృతి చెందిన చిన్నారికి నివాళులు అర్పించిన ధర్మతేజ

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త:**



చిన్నారి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ధర్మతేజ, టిడిపి నాయకులు.


కళ్యాణదుర్గం మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన ఈరన్న కుమార్తె అభినయశ్రీ(06)ఆడుకుంటుండగా విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు దేవినేని ధర్మతేజ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆ చిన్నారి మృతదేహానికి సీనియర్ టిడిపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ, తాము అండగా ఎల్లప్పుడూ ఉంటామని భరోసా ధర్మతేజ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఎన్నికకు... సర్వం సిద్ధం

**కంబదూరు, మార్చి 26, ప్రభాతవార్త**

కంబదూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు జరిగే ఎంపీపీ ఎన్నిక కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు. ఎంపిటీసీ సభ్యులు చేతులెత్తి మండల ఎంపీపీ నీ ఎన్నుకోవాల్సి ఉండగా సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే వైసీపీకి ఎంతమంది ఎంపిటీసీలు మద్దతుగా నిలుస్తారు , ఎంతమంది టీడీపీలోకి చేరుతారు అనే ఉత్కంఠకు నేడు తెరపడనుంది.సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఎన్నిక జరుగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నిక జరిగే ప్రదేశాన్ని ఇప్పటికే పోలీసులు తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కూడా ఎంపీపీ ఎన్నిక కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలుస్తుంది. మండల పరిషత్ లో వైసీపీకి పూర్తిస్థాయిలో మెజార్టీ ఉన్న విషయం తెలిసిందే.

ఎన్నికకు ఏర్పాట్లు చేసిన దృశ్యం



## ప్రధాని నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

### బిజెపి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

**కంబదూరు, మార్చి 26 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

భారతదేశ అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోదీతోనే సాధ్యమవుతుందని బిజేపీ నేత కాపు రామచంద్ర రెడ్డి అన్నారు. కంబదూరు మండల కేంద్రం లోని కమల



మల్లేశ్వర ఆలయాన్ని సందర్శిస్తున్న దృశ్యం

మల్లేశ్వర స్వామి ఆలయ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన బిజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ,మండల స్థాయి కమిటీ లను నియమించుకుని పార్టీ బలోపేతం చేసుకోవడం పట్ల తగు సూచనలు, సలహాలను కార్యకర్తలకు అందజేశారు. అదేవిధంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అంతకుమునుపు ఆయన మల్లేశ్వర స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలుచేశారు. మీడియాతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతాపార్టీ మరింత పుంజుకుంటుందని తెలియజేశారు. అంతేకాకుండా కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను బిజెపి కార్యకర్తలు ప్రజలకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం కోసం నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ , జల జీవన్ మిషన్ , ప్రధానమంత్రి గ్రామీణ ఆవస్ యోజన, ఆరోగ్య బీమా ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు పేదలజీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం బిజెపి నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు శేష మూర్తి,తిమ్మాపురం విశ్వనాథ్, చక్రవర్తి, మండల కన్వీనర్ బిల్లే గోపాల్, మారెన్న, గంగాధర ,కురుబ రవి, రాము, మనోజ్, తిప్పేస్వామి, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## రూ.5 వేలు ఆర్థికసాయం

**చిలమత్తూరు,మార్చి 26 ప్రభాతవార్త**

చిలమత్తూరు మండలం మరకొత్తపల్లి గ్రామంలో ఖాదరప్ప గారి నరసింహప్ప దినమునకు హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ఆయన కుమారుడు ఎన్బికె ఫాన్స్ చిలమత్తూరు మండల ప్రెసిడెంట్ నరేష్ చిలమత్తూరు మండలం అధ్యక్షులు బి రంగారెడ్డి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు.

## డీలర్ల సమస్యలపై తహశీల్దారుకు వినతి

**చిలమత్తూరు,మార్చి 26 ప్రభాతవార్త**

మండలంలోని డీలర్లకు గత మూడు నెలల నుంచి అలాట్మెంట్ తక్కువ చేయడంతో ప్రజలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అందువలన డీలర్లకు అలాట్మెంట్ సక్రమంగా ఇవ్వవలెన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈరోజు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి నాగరాజ్ యాదవ్, అశ్వర్థప్ప, బాలాజీ, నరసింహయ్య సురేంద్ర యాదవ్, వేమ నారాయణ, మల్లీ రెడ్డి, ముద్దన్న, అశోక్, శ్రీనివాసులు వెంకటేష్, లక్ష్మీ దేవమ్మ ఆదినారాయణ, కోడూరు డీలర్లు మర్సనపల్లి డీలర్లు చాగలేరు డీలర్లు వీరాపురం డీలర్ల దే మకే తేపల్లి డీలర్లు టెకో లోడు డీలర్లు శెట్టిపల్లి డీలర్ల చిలమత్తూరు డీలర్ల సోమగట్ట కోడికొండ డీలర్ల దిగువపల్లి తండా డీలర్లు మండలంలోని డీలర్లు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీ సుంకం వసూళ్ళు సీల్డ్ టెండర్లు ఖరారు

### -ఆప్‌సెట్ ప్రైజ్ కంటే పెరిగిన ఆదాయం రూ.7,675

**ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త**



టెండర్ బాక్సులను తెరుస్తున్న దృశ్యం

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో బుధవారం జరిగిన సీల్డ్ టెండర్లు ఖరారయ్యాయి. టెండర్లలోని 5 ప్రధాన అంశాలకు డీ ఎల్ వీ వో నిర్ణయించి ధర కంటే కేవలం 7,675 రూపాయలు మాత్రమే పంచాయతీకు ఆదాయం పెరిగింది. ఈనెల 24న పంచాయతీ టెండర్లు జరుగగా వివిధ కారణాలతో అధికారులు టెండర్లను వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బుధవారం టెండర్లు జరుగగా మధ్యాన్నం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన ఈవోఆర్‌డీ పి.సతీష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో టెండరు బాక్సులను తెరిచి హెచ్చు టెండరుదారుల వివరాలను వెల్లడించారు. దినసరి మార్కెట్ టెండరును యం.నగేష్ 14,69,000 రూపాయలకు దక్కించుకోగా, బస్టాండు టెండరును యం.గోవిందు 7,36,000 రూపాయలకు, కసాయి అంగళ్ల టెండరును బి.గోపాల్ 7,76,800 రూపాయలకు, మేకలు, గొర్రెల మార్కెట్ టెండరును యం.ఓబులేసు 8,03,500 రూపాయలకు, పాయిఖానా టెండరును పెన్నయ్య 3,35,000 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ ఐదు టెండర్లకు గాను డీఎల్‌పీవో 41,12,625 రూపాయలుగా ఆప్‌సెట్ ప్రైజ్ నిర్ణయించగా టెండర్లు 41,20,300 ఖరారు అయ్యాయని పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ తెలిపారు. 3శాతం స్టాంప్ డ్యూటీ 1,23,609 రూపాయలు కలిపి పంచాయతీకు 42,43,909 రూపాయలు ఆదాయం సమకూరిందని వివరించారు. హెచ్చు టెండరు దారులు ఏప్రిల్ 1వ తేదీ నుండి 2026 మార్చి 31 వరకు సుంకం వసూళు చేసుకునే హక్కు కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నేడు బస్టాండ్ పార్కింగ్, వారపు సంత వేలం

**లేపాక్షి , మార్చి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో బస్టాండ్ పార్కింగ్ వసూలు చేయుటకు, మరియు వారపు సంత 2025 26 గాను బహిరంగ వేలం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచినవారు బస్టాండ్ సంబంధించి 2 లక్షలు, వారపుసంత సంబంధించి 30 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

## సదరమ్ స్లాట్ ఏప్రిల్ 1 నుండి పునః ప్రారంభం

**పుట్టపర్తి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త :**

రాష్ట్రం లో సదరన్ స్లాట్ లు ఏప్రిల్ 1 నుండి తిరిగి ప్రారంభం కానున్నట్లు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డాక్టర్ తి సిరి ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.దివ్యాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ కారణంగా జనవరిలో విడుదల కావలసిన సదరన్ స్లాట్ లను, ఆ సంఘాల విజ్ఞప్తి మేరకు వెరిఫికేషన్ తో పాటు స్లాట్ లను తిరిగి ప్రారంభించారు. దీని ద్వారా అర్హులైన దివ్యాంగులకు సర్టిఫికెట్లను జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ స్లాట్ లను ఎంపిక చేసిన ఏరియా జిల్లా ఆసుపత్రులలో ఏప్రిల్ 1 నుండి ప్రతి మంగళవారం అమలులోకి వస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులందరూ ఉపయోగించుకోవాల్సిందిగా పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ఇఫ్తార్ విందుకు వేలాదిగా తరలివచ్చిన ముస్లిం సోదరులు.

- ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం కోసం విజయవాడకు ఎమ్మెల్యే
- అక్కడున్నా ఇక్కడి ఏర్పాట్లు, భోజనాలను ఆన్లైన్లో వీక్షించిన ఎమ్మెల్యే అమిలినేని.

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త:**



ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులను ఉద్దేశించి మాట్లాడుతున్న ధర్మతేజ

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ప్రతి ఏడు మాదిరిగానే ఈ ఏడాది కూడా ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందును కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు వారి



ఇఫ్తార్ విందుకు హాజరైన ముస్లిం సోదరులు.

కార్యాలయంలో బుధవారం ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేశారు. ఈ విందు కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికి శాసనసభ వ్యవహారాల కమిటిలో సభ్యుడుగా నియమితులు కావడంతో మొదటి సమావేశం విజయవాడలో జరుగుతుండగా హుటాహుటిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమావేశానికి వెళ్లడం జరిగింది. అయితే ఇంత ఏర్పాట్లు చేసిన ఆయన అత్యవసర సమావేశానికి వెళ్లడంతో ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్ల దగ్గర నుంచి ముస్లిం సోదరులు ఉపవాసం విరమించి, ప్రార్థనలు చేయడం అనంతరం విందు ఆరగించడం అన్ని ఆన్లైన్లో ప్రత్యేక్షంగా వీక్షించారు. ఉదయం నుంచి ఇఫ్తార్ విందుకోసం ఏర్పాట్లను టిడిపి నాయకుడు దేవినేని ధర్మతేజ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల్లో అడ్డగోలుగా అమ్మకూడని మందుల విక్రయాలు....

**రాయదుర్గం, మార్చి 26 ప్రభాతవార్త:**




మెడికల్ షాపును తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న.

డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకూడని మందులను మెడికల్ షాపుల్లో అడ్డగోలుగా అమ్ముతున్నారు. పెద్ద సంఖ్యలో హానికరమైన మత్తును కలిగించే టాసిక్స్ సిరప్‌ను విక్రయించినట్లు సమాచారం అందుకున్న జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న పట్టణంలోని మెడికల్ షాపులను తనిఖీ నిర్వహించారు. బళ్లారి రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న విజయలక్ష్మి మెడికల్‌షాపును బుధవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. 1000కి పైగా సిరప్పులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ బిల్లులు లేకుండా విక్రయాలు జరిపినట్లు తనిఖీల్లో తేటతెల్లమైంది. షాపు యజమాని హనిమిరెడ్డిపై ఇప్పటికే కర్ణాటకలో కేసు కూడా నమోదైనట్లు తెలిసింది. అక్కడి వారు ఇచ్చిన సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు పర్చేజ్ బిల్లులు, సేల్‌బిల్లులు విఆర్ఓలు, పోలీసుల సమక్షంలో సీజ్‌చేసినట్లు డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న వెల్లడించారు. కోర్టుకు కూడా హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకొని, అవసరమైతే మెడికల్ షాపును కూడా సీజ్ చేస్తుమని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే మెడికల్ షాపులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాగమన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా హెచ్.మల్లేష్వప్ప

**రాయదుర్గం, మార్చి 26 ప్రభాతవార్త:**



ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులు

పట్టణంలో బుధవారం నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా హెచ్.మల్లేష్వప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఈసీ. వన్నూరుస్వామి, కార్యదర్శిగా పృథ్వీరాజ్, ట్రెజరర్‌గా కే.రాజశేఖర్‌రెడ్డి, లైబ్రరీ కార్యదర్శిగా రేణుక, వైస్ ప్రెసిడెంట్‌గా డి.రవిచంద్ర, హార్నరీ ప్రసిడెంట్‌గా జి.లోకానందని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అన్నికైన ప్రెసిటెండ్, వైస్ ప్రెసిడెంట్లు మాట్లాడుతూ బార్ అసోసియేషన్‌కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

## ప్రజలపై విద్యుత్ భారం తగ్గించాలని 28న తాసిల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా

**పుట్టపర్తి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త**



బుక్లెట్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజలపై వేస్తున్న విద్యుత్ చార్జీల భారం పై ఈనెల 28న తాసిల్దార్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఈ ఎస్ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు విద్యుత్ షాక్ లు అనే పేరుతో బుక్ లెట్ ను బుధవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ట్రూ ఆఫ్ చార్జీలు ,ఎలక్ట్రిక్ డ్యూటీ పేరుతో ప్రజలపై భారాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28న అన్ని తహశిల్దార్ కార్యాలయాల వద్ద నిరసనల్లో పెద్ద ఎత్తైన ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలపై విద్యుత్ భారాలను తగ్గించాలని విద్యుత్తు ట్రూఆఫ్ చార్జీలు పెంపు తగ్గించేవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు పెంచినప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉంటూ బాదుడే బాదుడని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రచారం చేసిన వారు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలపై చార్జీల పేరుతో 17 వేల కోట్ల రూపాయలు భారం మోపడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాల వలన రైతులు పేదలపై భారీ స్థాయిలో విద్యుత్ భారం పడుతున్నదని స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారం మోపడం సరైనది కాదన్నారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. ఈనెల 28న ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే నిరసనల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి బ్యల్ల అంజి, కొత్తచెరువు మండల కార్యదర్శి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం కోశాధికారి వెంకటేష్, పార్టీ సభ్యులు రమాదేవి, మంజుల,భాష, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి టౌన్ మార్చి 26 ప్రభాతవార్త**



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాజమండ్రి పల్లె రఘునాథ్ రెడ్డి

ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం.. ఈ 9నెలల్లో ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ఉన్న పలువురికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పుట్టపర్తి లోని క్యాంపు కార్యాలయంలో మొత్తం 13 మందికి 11లక్షల 66 వేల రూపాయలు చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్నలబ్ధిదారులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఆ మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. పేదలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడకూడదని సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి పేదల అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తున్నారని. పార్శల్టి లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ అమలయ్యేలా చూస్తున్నారని, అయితే బిల్లులు పెట్టుకునే లబ్ధిదారులు అన్ని నిబంధనలు పాటించాలన్నారు. ఇందులో బిల్లులు సరిగా లేకున్నా.. మెడిసిన్స్ కు సంబంధించి సీఎంఆర్ఎఫ్ డబ్బు రాదన్నారు. అన్ని అంశాలు పరిశీలించుకుని.. పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాము అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంత పెద్ద మొత్తంలో సాయం చేస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలియజేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వవిప్ కాలవ శ్రీనివాసులు



ముస్లిం సోదరులకు భోజనం వడ్డిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

**కణేకల్లు, మార్చి 26 ప్రభాతవార్త:**

కణేకల్లు పట్టణంలోని జామియా మసీద్ వద్ద జరిగిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొని ముస్లీం సోదరులను అప్యాయంగా పలకరిస్తూ భోజనాన్ని వడ్డించారు. జామియా మసీదు పెద్దలు కాలవ శ్రీనివాసులకు శాలువా కప్పి పూమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో షేక్ ఫకృద్దీన్ సాబ్, కన్వీనర్ లాలెప్ప, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

## మూల్యాంకన కేంద్రాలలో సరైన వసతులు కల్పించాలి

**పుట్టపర్తి( కల్చరల్), మార్చి 26, ప్రభాతవార్త**

త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి మూల్యాంకన ప్రక్రియ ప్రారంభం అవుతున్న దృష్ట్యా శ్రీ సత్య సాయి జిల్లాలో పదవ తరగతి ముల్యాంకన కేంద్రం నందు ఉపాధ్యాయులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని రకాల వసతులు కల్పించి మూల్యాంకనం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్టిఏ జిల్లా అధ్యక్షులు పి వి రమణారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కృష్ణప్ప గారిని మరియు అధికారులను కోరారు. అదేవిధంగా 58 సంవత్సరాలు పైబడిన ఉపాధ్యాయులకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు మూల్యాంకన విధులనుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు . ఎండలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలి, ఫ్యాన్ మరియు లైటింగ్ సెకర్యం కల్పించాలని సుదూర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వస్తున్నారు కావున సాయంత్రం 4 గంటలకు ముగించి వారిని సుఖంగా సెకర్యంగా ఇంటికి వెళ్ళే విధంగా చూడాలని కోరడమైనది.స్పెషల్ అసిస్టెంట్లు కూడా మూల్యాంకన కేంద్రానికి దగ్గరగా వున్న ప్రాంతాల నుంచి నియమించుకోవాలని వారిని కూడా పాఠశాలలకు ఇబ్బంది లేకుండా నియమించాలని కోరడమైనది. ఉపాధ్యాయ సంఘంగా ఏ విధమైన ఇబ్బంది కలగకుండా సజావుగా మూల్యాంకనం జరగడానికి మా వంతు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాం అని తెలియచేస్తున్నామని జిల్లా విద్యాశాఖకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు.

## పుట్టపర్తిలో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు

### ముఖ్య అతిథులుగా అధికారులు, ప్రజాప్రతినిధులు



ముస్లిం సోదరులకు ఇస్తారు విను వడ్డిస్తున్న ఎమ్మెల్యే సింధూరం చిత్రంలో మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి (కలెక్టరేట్) మార్చి 26 ప్రభాతవార్త :**

ముస్లింల పవిత్ర పండగైన రంజాన్ వేడుకల సందర్భంగా ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో




ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న జేసి అభిషేక్ కుమార్

ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి గణేష్ సర్కిల్లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం షాదీ మహల్ లో ప్రభుత్వం ఇఫ్తార్ విందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ముస్లిం సోదరులు ఉపవాస దీక్షను అక్కడే విరమింపజేసి ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మాజీ పల్లె రఘునాథ్ రెడ్డి లు మాట్లాడుతూ, ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినాన ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొనడం తమ అదృష్టమన్నారు. రంజాన్ మాసమంతా కఠోర ఉపవాస దీక్షలో ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందజేస్తున్నందుకు తాము ఎంతో సంతోషిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డి స్వయంగా వడ్డించారు. రంజాన్ తో పాటు హిందువులకు అత్యంత పవిత్రమైన ఉగాది పండుగ ఒకేసారి వస్తుండడంతో ముస్లిం సోదరులు హిందూ సోదరులు ఇరువురు కలిపి శాంతియుత వాతావరణంలో పండగ జరుపుకుందామన్నారు. ప్రతిముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి,ఆర్‌డిఓ సువర్ణ, మైనార్టీనాయకులు మహమ్మద్‌రఫీ, సయ్యద్, అబ్దుల్, రఫీ, అల్లా ప్రకాష్, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల పరిశోధనాత్మక యాత్ర

## - విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ సందర్శ

అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో

పివికెకె ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి పారిశ్రామిక పర్యటన ఓ విలువైన అనుభవంగా మారుతోంది. ఈ క్రమంలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు, సిబ్బంది ఈ నెల 26న విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, తుంభాను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండిరమేష్‌బాబు ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ పరిశోధనాత్మక యాత్ర ద్వారా విద్యార్థులు భారత అంతరిక్ష రంగంలోని పురోగతి, పరిశో ధనా విధానాలను నేరుగా అనుభవించేందుకు అవకాశం లభించినట్లు తెలిపారు. సందర్శనలో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, భారత అంతరిక్ష పరిశోధన కార్యక్రమం ప్రగతిని, విజయాలను విద్యార్థులకు వివరించారు. అంతరిక్ష మ్యూజియంలో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్, జియోసిం క్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్, రీయూసబుల్ లాంచ్ వెహికల్, మోడల్స్ ప్రదర్శించారు. హీట్ షీల్డ్, నాలుగో దశ ఘన ఇంధన మోటర్ వంటివి నేరుగా పరిశీలించే అవకాశం విద్యార్థులకు లభించిందని తెలిపారు. ప్రతి నెల ఆర్‌హెచ్-200 సౌండింగ్ రాకెట్ల ప్రయోగాలు ఇక్కడ జరుగుతుంటాయి. వీటి అభివృద్ధి, ప్రయోగ ప్రక్రియపై ప్రాథమిక అవగాహన కల్పించినట్లు తెలిపారు. వీటిని వాతావరణ పరిశోధనలు, మైక్రోగ్రావిటీ ప్రయో గాల కోసం ఉపయోగిస్తున్నట్లు తెలిపారన్నారు. భారత అంతరిక్ష ప్రయోగాల్లో కీలకంగా ఉన్న క్రయోజెనిక్ ఇంజిన్ టెక్నాలజీ గురించి వివరించినట్లు తెలిపారు. ఇంధన వ్యవస్థలు- ఘన, ద్రవ, క్రయోజెనిక్ ఇంధనాల మధ్య వ్యత్యాసా లను వివరించారు. ఇస్రో భవిష్యత్ ప్రణాళికలు - గగన్‌యాన్ మిషన్, చంద్రయాన్-4, ఆదిత్య ఎల్1 వంటివి భారత అంతరిక్ష రం గానికి గొప్ప ముందడుగు అని వివరించారు. స్పేస్ క్యా ప్సూల్ రికవరీ ఎక్స్‌పెరిమె ంట్ అసలై న తిరిగి వచ్చిన క్యాప్సూ ల్‌ను విద్యార్థులు పరిశీలించారు. ఇది భూమికి తిరిగి వచ్చి న తరువాత జరిగిన మార్పుల ను అర్థం చేసుకునే అవకాశంగా మారింది. రీయూసబుల్ లాంచ్ వెహికల్ టెక్నాలజీ పై ఉపన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్శనలో పీవీకేకె ఐటి ఈసిఈ అధ్యాప కులు ప్రవీణ్‌రాజు, ఎస్.రవికుమార్, ఎస్. రాఘవేంద్ర, డా.అంజులత కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్, కోశాధికారి శ్రీమతి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రత్యేక అధికారి ప్రో. శ్రీనివాస్ రెడ్డి, ఏవో మనోహర్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అభినందించారు. ఈ యాత్ర ద్వారా విద్యార్థులు భవిష్యత్ పరిశోధనలపై ఆసక్తి పెంచుకుని, వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరచుకోగలిగారని పేర్కొన్నారు.



విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

# కేంద్రం చేపట్టే డిలిమిటేషన్ ప్రక్రియను ఆపాలి

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్

అనంతపురం మార్చి 26 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం చేపట్టే డిలిమిటేషన్ ప్రక్రియను తక్షణం ఆపాలని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశాడు. నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగదీష్ మాట్లాడుతూ డిలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ సీట్లు దక్షణాది రాష్ట్రాలలో 29, ఉత్తరాది రాష్ట్రాలలో 129 సీట్లు పెరుగుతాయన్నారు. దీనివల్ల దక్షణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సంఖ్య తగ్గిపోతుందన్నారు. డిలిమిటేషన్‌ను 25 ఏళ్ల పాటు వాయిదా వేయాలన్నారు. జనాభా ఆధారంగా డిలిమిటేషన్ చేస్తే పార్లమెంటులోచట్టాల రూపకల్పనలో దక్షణాది రాష్ట్రాలకు ప్రాతనిథ్యం తగ్గుతుందన్నారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దేశ సమైక్య ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పని, ఇది దక్షణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడిగా ఆయన అభివర్ణించాడు. ఆధిపత్యాన్ని అంగీకరించడమా? తిరుగుబాటు చేయడమా? ప్రగతిశీల రాష్ట్రాలకు ఇపుడు ఈ రెండే అవకాశాలున్నాయని, తాము తిరుగుబాటు మార్గాన్ని ఎంచుకున్నట్లు ఆయన స్పష్టం చేశాడు. కావున ఈ డిలిమిటేషన్ ప్రక్రియను తక్షణం నిలుపుదల చేసి, భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా కాకుండా ఐక్యతతో వుండే విధంగా కేంద్రం చూడాలని దాని కోసం డిలిమిటేషన్ 25 ఏళ్ల పాటు వాయిదా వేయాలని డిమాండ్ చేశాడు. ఈ ప్రక్రియ ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహిస్తామన్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు పార్టీలో ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాని ఆయన పిలుపు నిచ్చాడు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయకా ర్యదర్శులు మల్లికా ర్జున, నారాయణస్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, శ్రీరాములు, రామకృష్ణ, గోపాల్, కేశవరెడ్డి, గోవిందు, లింగమ య్య, నారాయణస్వామి, రమణ, రాజేష్, నాగార్జున, వీరభద్ర స్వామి, రంగయ్య, కుళ్లాయస్వామి, చిరంజీవి, పెద్దయ్య, వై.ఎల్.రామాంజినేయులు, చిన్నప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జగదీష్

# పప్పుశెనగను విక్రయించే రైతులు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోండి

## - మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర

## - గ్రామాల్లో విశిష్ట సంఖ్య నమోదుపై రైతులకు అవగాహణ

పామిడి, మార్చి 26 ప్రభాతవార్త

ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మద్దతు ధరకు పప్పుశెనగను కొనుగోలు చేస్తోందని పప్పుశెనగను విక్రయించాలనుకునే రైతులందరూ రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర పేర్కొన్నారు. మండల పరిదిలోని ఎద్దులపల్లి, జి.కొట్టాల, కాళాపురం గ్రామాల్లో బుదవారం పర్యటించిన మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర రైతులతో సమావేశమై భూసార పరీక్షలు, పంటల సాగు, ఎరువుల వాడకం, పంటల దిగుబడిపై చర్చించారు. రైతులు అవసరానికి మించి ఎరువుల వాడకం కారణంగా భూసారం తగ్గిపోతుందని తెలిపారు. లభ్య నత్రజని, భూస్వరం, పోటాష్ ఎక్కువగా ఉందని అందువల్ల రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడాలని సూచించారు. విశిష్ట సంఖ్య నమెదుపై అవగాహణ కల్పిస్తూ విశిష్ట గుర్తింపు సంఖ్య పోర్టల్ వినియోగంలోకి వచ్చిందని రైతు సేవా కేంద్రాల్లో ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని లీనా వసుంధర కోరారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, ఎంపీఈఓలు లక్ష్మినారాయణ, రామాంజ నేయులు, విహెచ్ఏ చిరంజీవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర

# వ్యాపారస్తులు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకుని పరిశుభ్రతకు సహకరించాలి

## -కమిషనర్ బాలస్వామి

అనంతపురం మార్చి26 ప్రభాతవార్త

నగరంలో వ్యాపారస్తులు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకుని చెత్తను తరలించే వాహనదారులకు అందజేసి నగర పరిశుభ్రతకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి పిలుపునిచ్చాడు. బుధవారం ఆయన సాధారణ పారిశుధ్య పర్యవేక్షణలో భాగంగా వ్యాపారసముదాయాలు అత్యధికంగా వున్న కమలానగర్‌లోని ప్రతి వీధిని తిరుగుతూ పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా వీధుల్లో కవర్లు, చెత్తను షాపుల ముందు రోడ్లపై వ్యాపారవర్గాలు పడేయడం గమనించడం, చెత్తకుప్పలను సైతం రోడ్ల పక్కన వుండం చూసి సంబంధిత ఆరోగ్య అధికారి విష్ణుమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్‌ను పలిపించి చెత్తను, చెత్తకుప్పలను దగ్గరుండి తక్షణం శుభ్రం చేయించాలని ఆదేశించాడు. అదేవిధంగా వ్యాపారస్తులు సైతం డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకుని ఇంటింటి చెత్తసేకరణకు వచ్చే వాహనాలకు అందజేసి పరిశుభ్రతకు సహకరించేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ అధికారులకు తెలియజేశారు. అలాగే రెండవ రోడ్డులో వున్న స్టడీ పార్కును సందర్శించి అందులో మంచినీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. పార్కు మెయిన్ గేటు మరమ్మత్తు పనులను, జిమ్ చుట్టూ నిర్మించిన కాంపౌండ్‌ను పరిశీలించాడు. ఇక్కడికి చాలా మంది విద్యార్థులు పోటీ పరీక్షల కోసం చదువుకోవడానికి వస్తూంటారు కాబట్టి పార్కును నిరంతరం పరిశుభ్రంగా వుంచాలని అధికారులను ఆదేశించాడు. అనంతరం జూనియర్ కాలేజ్ వద్ద వున్న అన్నా క్యాంటీన్‌లో అల్పాహారం పంపిణీని పర్యవేక్షించి, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నల్లప్ప, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సతీమణితో ముఖాముఖిలో అనంతపురం జిల్లా విద్యార్థినీలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 26 ప్రభాతవార్త

ఒక్క రోజు పర్యటనలో భాగంగా బుధవారం అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌ను సందర్శిస్తోన్న మన అనంత విద్యార్థులు తలవని తలంపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరితో ముఖాముఖిలో పాల్గొనే అవకాశం వచ్చింది. ముఖాముఖిలో మన జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థినులకు భువనేశ్వరి గారిని ప్రశ్నలు అడిగే అవకాశం లభించటంతో వారు ఉత్సాహంతో వారి సందేహాలను తీర్చుకోవటం జరిగింది. సెట్టూరు మండలం చిన్నంపల్లి జడ్పిహెచ్‌ఎస్‌కి చెందిన 8వ తరగతి విద్యార్థిని చిరంజీవి, కౌశిక ముఖ్యమంత్రి రాష్ట్రం కోసం రోజూ 18 గంటలపాటు పనిచేస్తూ వుంటారని, వారి దినచర్య తెలుసుకోవాలని వున్నది అని అడ్నగగానే భువనేశ్వరి, చంద్రబాబునాయుడు ముఖ్యంగా క్రమశిక్షణకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చే వ్యక్తి అని, ప్రతిరోజూ ఉదయం నాలుగు గంటలకే లేచి ప్రాణాయామం చేసి, సిద్ధమై కర్యాలయానికి చెందిన పనిలో నిమగ్నమౌతారని, వారికి రాష్ట్రాభివృద్ధి మొదటి ప్రాధాన్యత తరువాతే కుటుంబం అని, వారి క్రమశిక్షణ అందరూ ఆచరించాలని సూచించారు. అదేవిధంగా కెజిబివి కురుగుంటకు చెందిన షర్మిల అగస్త్య లాంటి సంస్థలు అనంతపురంలో కూడా స్థాపిస్తే అక్కడి విద్యార్థులకు సైన్స్‌లో ముందుకు వెళ్ళటానికి అవకాశం వుంటుంది అని అడగ్గా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు అగస్త్య లాంటి సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయని, ప్రభుత్వం వాటికి తప్పక సహకరిస్తుందని విద్యార్థినికి సైన్స్ పట్ల ఉన్న ఉత్సాహానికి భువనేశ్వరి ఎంతో అభినందించారు. ఈ పర్యటనలో అనుకోని అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణితో ముఖా ముఖిలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు అగస్త్య యాజమా న్యానికి ధన్యవాదాలు తెలిపారు.



ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరితో విద్యార్థినీలు

# అయ్యప్పస్వామి దేవాలయంలో చోరీ

## - స్వామి వారి విగ్రహం అపహరణకు విఫలయత్నం - వంటగ్యాస్ సిలెండర్ 5 బియ్యం ప్యాకెట్ల అపహరణ

పామిడి, మార్చి 26 ప్రభాతవార్త

పట్టణంలోని జాతీయ రహదారి ప్రక్కనున్న అయ్యప్పస్వామి దేవాలయంలో చొరబడ్డ గుర్తుతెలియని వ్యక్తులు స్వామి వారి విగ్రహం అపహరణకు విఫలయత్నం చేసి వంటగదిలోని వంటగ్యాస్, 5 బియ్యం ప్యాకెట్లను అపహరించిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సంఘ టనకు సంబందించి దేవాలయ అర్చకులు తెలిపిన వివరాలిలావున్నాయి.. రోజూ వారి పూజల నిమిత్తం దేవాలయానికి వెళ్ళగా గేట్ తాళాలు, వంటగది తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించి లోపటికి లోనికెళ్ళి చూడగా వంటగదిలో వంటగ్యాస్, 5 బియ్యం ప్యాకెట్లు కనిపించకపోవటం ఇదేక్రమం లో గర్భగుడిలోని స్వామి వారి విగ్రహాన్ని సైతం కదిలించటానికి ప్రయత్నిం చిన ఆనవాళ్ళను పరిశీలించటం జరిగిందన్నారు. ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి ఇంతటి ఘాతు కానికి పాల్పడ్డారని వాపోయా రు. తాళాలు వేశామంటే లూటీ తప్పదన్న అభద్రతాభావం నెల కొందని పోలీసులు స్పందించి రాత్రి సమయాల్లో గస్తీని ము మ్మరం చేసి చోరీలకు పాల్పడు తున్న దుండగులను గుర్తించి కఠినంగా శిక్షిస్తూనే భవిష యత్తులో ఇలాంటి సంఘటనలు పునరా వృ తం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.



దేవాలయ గేట్ తాళాలను పగుల గొట్టిన దృశ్యం.

# క్షయ నిర్ధారణ పరీక్షల ప్రారంభం

అనంతపురం వైద్యం మార్చి 26 ప్రభాతవార్త

జిల్లా క్షయ వ్యాధి నివారణ కార్యాలయం లో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి క్షయ వ్యాధి సంక్రమణ పరీక్ష చర్మ పరీక్ష ( క్షయ సోకిన రోగితో పాటు నివసించే వ్యక్తులకి చేయు పరీక్ష ని ప్రారంభించారు.అనంతరం అమె మాట్లాడుతూ క్షేత్రస్థాయి లో ఈ పరీక్ష ని సమర్థవంతగా అమలు అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ క్షయ ని నిర్మూలించే కార్యక్రమములో భాగంగా భారత ప్రభుత్వం ప్రవేశపె ట్టిన ఈ పరీక్ష చాల ఉపయోగపడుతుంది అని తెలియ చేసారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ఈ పరీక్షలో సంక్రమణ నిర్ధారణ అయితే టీబీ జబ్బు రాకుండ ముందస్తుగా వాడే మందు లని ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది అని తెలియచేసారు ఈ కార్యక్రమములో జిల్లా క్షయ వ్యాధి నివారణ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

**.మెరిట్ లిస్ట్ విడుదల** : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్ లీ, సానిటరీ అటెండర్, వాచ్ మెన్ పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల మెరిట్ జాబితాను అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచామని మెరిట్ లిస్టు పై దరఖాస్తుదారుల అభ్యంతరాలను ఈనెల 27వ తేదీ 5 గంటలలోగా తెలియజేయాలని జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి ఒక ప్రకటనలో కోరారు.

# నార్పల పోలీస్ స్టేషన్ లో ద్విచక్ర వాహనాల వేలం

నార్పల: మార్చి 26 ప్రభాతవార్త:

నార్పల పోలీసు స్టేషన్ పరిధిలో అనామత్తుగా ఉన్న 26 ద్విచక్ర వాహనాలను ఉదయం 11:00 గంటలకు వేలం ద్వారా విక్రయించనున్నారు .వేలంలో పాల్గొనదలచిన వారు ఉదయం 10:00 గంటలకు నార్పల పోలీస్ స్టేషన్ కు చేరుకుని,రూ.500/ రుసుము చెల్లించాలి.ఈ వేలం పోలీసు, రెవెన్యూ మరియు తాడిపత్రి ఆగితి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. వాహనాలకు అధికారులచే నిర్ణయించబడిన ప్రారంభ ధర నుండే వేలం మొదలవుతుంది.అత్యధిక ధర ప్రతిపాదించిన వ్యక్తికి వాహనం కేటాయించ బడుతుంది.వేలంలో పాల్గొనదలచిన వారు సమయానికి హాజరుకావాలని నార్పల పోలీస్ స్టేషన్ ఎస్సై, సాగర్ తెలిపారు.

# మొదటి రోడ్డు శివాలయంలో ఉగాది, శ్రీరామ నవమి ఉత్సవాలు

## - ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన టీడీపీ నాయకులు

## - ప్రతి ఒక్కరూ ఉత్సవాల్లో పాల్గొనాలని పిలుపు

అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయంలో ఉగాది, శ్రీరామ నవమి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ బుధవారం ఘనంగా జరిగింది. అనంతపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టీడీపీ నాయకుడు సుందర్‌తోపాటు ఆలయ అర్చకులు కిషోర్‌కుమార్ ఇతరులు పాల్గొన్నారు. గంగారామ్, సుందర్ ఆలయ సిబ్బందితో కలిసి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉగాది ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శ్రీరామనవమి ఉత్సవాలు ఏప్రిల్ 6 నుంచి 15వరకు జరుగుతాయన్నారు. ఇందులో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ ఉత్సవాల్లో పాల్గొని ప్రతి ఒక్కరూ స్వామి కృపాకటాక్షాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు నరేంద్ర చౌదరి, శ్రీనివాస్ చౌదరి, వెం కట రమణ, ఎర్రిస్వామి, రాజు, రామాంజనేయులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# అన్ని సహకార సంఘాలలో కంప్యూటర్ ద్వారా లావాదేవీలు నిర్వహించాలి

## ఏ డి సి సి బ్యాంక్ పీఏసీ చైర్మన్ శివ నారాయణ శర్మ

అనంతపురం వైద్యం మార్చి 26 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో కంప్యూటర్ ద్వారా లావాదేవీలు నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ డి సి సి బ్యాంక్ పీఏసీ చైర్మన్ శివ నారాయణ శర్మ ఆదేశించారు బుధవారంఏడీసీసీ బ్యాంకు 128 వ మహాజన సభ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ పర్సన్‌ఇ ఇంచార్జ్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాయని, మన జిల్లాలో అన్ని సంఘాలు కంప్యూటరీకరణ పూర్తి చేసుకోవాలని అలాగే మే 1 నుండి అన్ని కార్యకలాపాలు కంప్యూటర్ ద్వారా మాత్రమే జరగాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన పాక్స్ సీఈవో, పిఏసి, సూపర్వైజర్ సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతి సంఘము డిపాజిట్లు సేకరించాలని, అలాగే వాయిదా మీరిన రుణాలపై త్వరితగతిన లీగల్ కవరేజ్ పూర్తి చేసి మొండి బకాయిలను వసూలు చేయాలని సహకార సంఘాల పర్సన్ ఇంచార్జ్ లకు ఆదేశాలు జారీ చేశారు. సహకార సంఘాల పర్సన్ ఇన్చార్జీలు క్రమం తప్పకుండా సంఘాలను సందర్శించి అభివృద్ధి బాటలో నడపాలని కోరారు. ప్రతి బ్రాంచి, సంఘాలకు గుర్తింపు బోర్డు (సైన్ బోర్డు) ఉండేలా చూసుకోవాలని ,బ్రాంచీల భవనాలు ఆధునీకరణ చేసుకొని, ఖాతాదారుల సంఖ్యను పెంచుకోవాలన్నారు. ప్రతి సంఘము ఇక పుస్తక రూపేనా ఖాతాలను నిర్వహించకూడదని రైతులకు సంబంధించిన కార్యకలాపాలు కంప్యూటర్ ద్వారా మాత్రమే జరగాలని రైతులు కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తమ కార్యకలాపాలు నిర్వహించు కోవాలని, ఇక నుండి కంప్యూటర్ ద్వారా జారీ అయిన రసీదులు మాత్రమే చెల్లుబాటు అవుతాయని ఈ విషయాన్ని ప్రతి రైతు గమనించాలని కోరారు.బ్యాంకు ఉద్యోగులు ఉద్యో గిగా మాత్రమే పనిచేయాలని యూనియన్ కార్యక లాపాలకు బ్యాంకు కార్యకలాపాలు కలిపి చేయరాదని యూనియన్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను 167 కోట్ల అంచనా బడ్జెట్ ను అమెదించారు.ఈ సమావేశంలో బ్యాంకు సీఈఓ కే. సురేఖ రాణి, అనంతపురం జిల్లా సహకార అధికారి అరుణకుమారి, శ్రీ సత్యసాయి జిల్లా సహకార అధికారి కృష్ణా నాయక్, నాబార్డ్ డిడిఎం శ్రీమతి అనురాధ బ్యాంక్ డీజీఎంలు మ సహకార సంఘాల పర్సన్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఎడిసిసి బ్యాంక్ పీఏసీ చైర్మన్ శివ నారాయణ శర్మ

# ప్రభుత్వ ఆసుపత్రిలో చలివేంద్రం ప్రారంభం

అనంతపురం వైద్యం, మార్చి 26 ప్రభాతవార్త

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో లక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు బుధవారం ప్రారంభించారు వేసవికాలం ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకుల అవసరార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణా మం అని అన్నారు. అనంతరం రోగులకు మజ్జిగ పంపి ణీ చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుల నాగరాజు, శ్రీనివాసులు ,గీతా వాణి ,కృష్ణమూర్తి, శ్రీదేవి ,,సుజాత,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు

# ఘనంగా కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ 14వ వర్ధంతి

అనంతపురం కల్చరల్, మార్చి 26 ప్రభాతవార్త


భారత స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, అఖిల భారత గీత పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, ఉత్తమ కమ్యూనిస్టు, కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి బుధవారం సాయంత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మండపం ఈడిగ భవన్ గౌడ కళ్యాణ మండపంలో గౌడ ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ధర్మ బిక్షంగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడిగ గౌడ సంఘం మాజీ అధ్యక్షులు రామ్మోహన్‌గౌడ్, రేణుక ఎల్లమ్మ సొసైటీ చైర్మన్ నాగేశ్వరరా వుగౌడ్, అనంతపురం కళ్ళు సొసైటీ ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి గౌడ్, బుర్ర ఈశ్వరయ్య గౌడ్ కళ్యాణదుర్గం రోడ్డు మల్లికార్జునగౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకుడు శివానంద గౌడ్, రాజు గౌడ్, రమణ గౌడ్, బుర్ర మధు గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న నాయకులు

# ఫైట్ ఫర్ రైట్స్ లఘు చిత్రానికి జాతీయ స్థాయి ద్వితీయ బహుమతి

అనంతపురం వైద్యం మార్చి 26 ప్రభాతవా ర్తనేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన షార్ట్ ఫిలిం ఫెస్టివల్ పోటీల లో అనంతపురం జిల్లాకు చెందిన తరిమెల రాజు దర్శకత్వం వహించిన ఫైట్ ఫర్ రైట్ షార్ట్ ఫిలింకు జాతీయస్థాయి ద్వితీయ బహుమతి లభించింది. ఢిల్లీలో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమాం లోలఘు చిత్రానికి ద్వితీయ బహుమతి తో పాటు లక్ష 50 వేల రూపాయలు నగదు బహుమతిని ఎన్ హెచ్ ఆర్ సి చైర్ పర్సన్ జస్టిస్ వి రామ సుబ్రహ్మణ్యం ఎన్ హెచ్ చేతుల మీదుగా అందుకున్నారు.బాల్య వివాహ నిర్మూలన ,బాలికా విద్య అవస్యకత పై నిర్మించిన షార్ట్ ఫిలిం కు జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు .



జాతీయ స్థాయి అవార్డు అందుకుంటున్న షార్ట్ ఫిలిం నిర్వాహకులు

# బొమ్మగాని ధర్మబిక్షం ఆశయాలను కొనసాగిస్తాం

## -ఏపి చేతివృత్తిదారుల సమాఖ్య కార్యనిర్వహక అధ్యక్షుడు లింగమయ్య

అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త

బొమ్మగాని ధర్మబిక్షం ఆశయాలను కొనసాగిస్తామని ఏపి చేతివృత్తిదారుల సమాఖ్య కార్యనిర్వహక అధ్యక్షుడు లింగమయ్య పేర్కొన్నాడు. బుధవారం సిపిఐ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయిధ పోరాట యోధుడు, అఖిల భారత గీత పనివారల వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ పార్లమెంటు సభ్యులైన ధర్మబిక్షం 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవితాంతం దేశానికి, సిపిఐ పార్టీలో చేసిన ఉద్యమాలు, త్యాగాలు, ప్రజాసేవలతో పాటు జైలు జీవితం గడిపిన సంఘటనలు వారు గుర్తు చేసుకుంటూ ఆయన అశాయాలను కొనసాగిద్దామని పలువురు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి రఘురామయ్య, శ్రీరాములు, నగర అధ్యక్ష కార్యదర్శులు టి.సి.భూషణ, వీరాంజి, సిపిఐ నాయకులు రామకృష్ణ, గోపాల్, రాజేష్ గౌడ్, ఏపి చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సి.వి.హరికృష్ణ, సి.నాగప్ప, లక్ష్మినారాయణ, నరసింహులు తదితరులు నివాళులు అర్పించినవారిలో వున్నారు.



: బొమ్మగాని ధర్మబిక్షం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

# ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

## - ప్రజా సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్న నాయకులు

అనంతపురం అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో తెలుగుదేశం ప్రభుత్వం ముందుంటుందని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను చెప్పుకున్నారు. ఇందులో ముఖ్యంగా దోబీఘాట్‌ల నిర్మాణం, రాజీవ్ కాలనీలో ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం, కమలానగర్‌లో గుంతల రోడ్లు, జనశక్తినగర్‌లో మురుగునీటి సమస్య, 1, 2వ రోడ్లలో డ్వాక్రా మహిళల కోసం కమిటీ హాల్, రుద్రంపేట పంచాయతీలోని చంద్రబాబునగర్‌లో డ్రైనేజీ సమస్యల గురించి ప్రజలు అర్జీలు ఇచ్చారని, అలాగే 21వ డివిజన్ లో టిడ్కో ఇళ్ల సమస్య తీసుకురాగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని టిడిపి నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పరిషత్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్యచౌదరి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారాం, తెలుగుదేశం పార్టీ యువనాయకుడు సుందర్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్.మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి నగర ప్రధానకార్యదర్శి ముక్తియార్, టీడీపీ ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, కురుబ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, టిడిపి మహిళా చరిత, మైనార్టీ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాష, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, టిడిపి నాయకులు కృష్ణం రఘు, మాజీ ఎంపీపీలు ఇస్మాయిల్, శ్రీనివాస్ రెడ్డి, వడ్డే వెంకటేష్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న టిడిపి నాయకులు

# సిఐ కరుణాకర్ విఆర్‌కు బదిలి

బుక్కరాయసముద్రం మార్చి 26 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం సిఐ కరుణాకర్ తిరుపతి విఆర్ ఎస్పీకి బదిలీ చేస్తూ అనంతపురం రేంజ్ డిఐజీ షిముషి ఉత్తర్వులు జారీచేశారు.మంగళవారం టీడిపి కార్యకర్తల పై అకారణంగా చేయిచేసుకున్నాడని టిడిపి కార్యకర్తలు పెద్దఎత్తున పోలీసు స్టేషన్ ముందర ధర్నా చేయడంతో పోలీసు ఉన్నతాధికారులు విచారణచేపట్టి సిఐ కరుణాకర్ ను బదిలీచేస్తు ఉత్తర్వులు జారిచేసి సిఐ కరుణాకర్ ను రిలీవ్‌చేయాలంటూ ఆదేశాలు పంపారు.

# టెంకాయల వేలంపాట

కూడేరు, మార్చి 26 ప్రభాతవార్త

స్థానిక జోడులింగాల సంగమేశ్వరస్వామి ఆలయంలో టెంకాయలు, పూజాద్రవ్యాలు అమ్మడానికి ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించగా అనంతపురానికి చెందిన వై లక్ష్మినరసమ్మ అధిక మొత్తం రూ.2.90లక్షలకు వేలం పాటను దక్కించు కున్నారు.

# విద్యార్థులకు బ్లేజర్ ప్రదానం

అనంతపురం న్యూటౌన్, మార్చి 26 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని బిబిఏ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పూజారి పద్మశ్రీ బ్లేజర్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్లేజర్ కున్న ఔన్నత్యాన్ని గురించి ప్రసంగించారు. బ్లేజర్ ఒక హుందాతనాన్ని ఒక విద్యార్థికి విశిష్టతను తెలియజేస్తుందని వ్యాఖ్యానించారు. అనేక మంది పేద విద్యార్థులకు అధ్యాపకులైన జిఎల్ఎన్ ప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జున, సుమంగళి తదితరులు ఉచితంగా అందజేశారు.

